క్లుప్తంగా

బొడ్రాయి ఉత్సవాల ఆహ్వానపత్రిక అందజేత



కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

వలిగొండ : మండల కేంద్రంలో ఈనెల 29,30,31, జూన్ 1న నిర్వహించనున్న బొడ్రాయి (నాభిశిల), రేణుకా ఎల్లమ్మ పండుగల సందర్భంగా శనివారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ నాయకుడు సోలిపురం శ్రీకాంత్‌రెడ్డిని గ్రామానికి చెందిన అఖిలపక్షం నాయకులు కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. కలిసిన వారిలో పలుసం రమేష్, బోళ్ల శ్రీనివాస్ , బోళ్ల రామచంద్రం, లింగస్వామి, కృష్ణయ్య, సత్యనారాయణ, రాములు, రామ నర్సు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ముగిసిన ఉపసర్పంచ్‌ల శిక్షణ



శిక్షణలో పాల్గొన్న ఉపసర్పంచ్‌లు

యాదగిరిగుట్ట రూరల్ : హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో పంచాయతీ రూరల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌టెన్షన్ ట్రెనింగ్ సెంటర్‌లో ఉపసర్పంచ్‌లకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ నిర్వహించినట్లు ఉపసర్పంచ్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, మచ్చ లక్ష్మీనారాయణ, కంతి మహేందర్, ఎడ్ల భగవంతు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

వలిగొండ : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని మంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని గొల్ల కురుమ సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గొల్ల కురుమలు తలుచుకుంటే తెలంగాణలో రేవంత్‌రెడ్డి తిరగకుండా ఎక్కడికక్కడ నిలదీస్తామన్నారు. సమావేశంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, పాండుయాదవ్, సూర్యనారాయణ యాదవ్, మల్లేష్, నర్సింహ, మహేష్‌యాదవ్, ఐలయ్యయాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

చౌటుప్పల్ : పట్టణంలోని అమ్మనాన్న అనాథాశ్రమంలో శనివారం లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్‌చారి–శ్రీలత దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దాచేపల్లి ప్రకాష్, కాసుల వెంకటేశం, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్, ఆంజనేయులు, రాంరెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్, మంగయ్య, అతహర్‌పాష, రాజుచారి, తదితరులు ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామంలో గల అమ్మఒడి అనాథ ఆశ్రమంలో బీఆర్ఎస్ నాయకులు కానుగు అనిల్‌గౌడ్ సహకారంతో ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు, మానసిక దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తోటకూరి బీరయ్య, బీఆర్ఎస్ నాయకులు జహంగీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు అచ్చిన కృష్ణస్వామి, శేఖర్, నవీన్, సురేష్, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.



అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ అనురాధ తదితరులు

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఎస్.నిత్యశ్రీ అనే చిన్నారి వైద్యఖర్చులకు సమష్టి సేవా ఫౌండేషన్ సభ్యులు శనివారం రూ.13వేల ఆర్థికసాయం అందజేశారు.



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటివరకు కొనుగోలు చేసింది 30శాతమే..
- కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల పడిగాపులు
- తేమ పేరుతో ఇబ్బందులు పెడుతున్న మిల్లర్లు



భట్టుగూడెంలో నిల్వ ఉన్న ధాన్యం రాశులు

బీబీనగర్ : మండలంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిపోయింది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ధాన్యాన్ని ఆరబెట్టడానికి పడరాని పాట్లు పడుతున్నారు. దీంతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నెమ్మదిగా జరుగుతుండడంతో కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయి.

25 కేంద్రాలు ఏర్పాటు..

మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో పల్లెగూడెం, రుద్రవెల్లి, చిన్నరావులపల్లి, భట్టుగూడెం, గుర్రాలదండి, పడమటిసోమారం, జైనపల్లి, కొండమడుగు, జమీలాపేట, గూడూరు, గొల్లగూడెం, మాదారం, నీలతండా, ముగ్దుంపల్లి, వెంకిర్యాల, మక్తా అనంతారం, రాఘవాపురం, రావిపహాడ్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఐకేపీ ఆధ్వర్యంలో అన్నపంట్ల, బ్రాహ్మణపల్లి, జంపల్లి, లక్ష్మిదేవిగూడెం, పెద్ద పలుగుతండా, రామునిగుండ్ల తండా, యర్రబెట్టితండాల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు.

30శాతం కొనుగోళ్లే పూర్తి..

మండలంలోని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలకు నెల రోజుల క్రితం నుంచి ధాన్యం వచ్చి చేరుతున్న నేటికి 30శాతం మేరకు మించి కాంట జరగలేదు. ఐకేపీ ఆధ్వర్యంలో మొత్తం 7కేంద్రాలు ఏర్పాటు చేయగా 368 రైతులకు సంబంధించిన ధాన్యం 41,500 క్వింటాళ్లకు పైగా కేంద్రాలకు చేరగా ఇప్పటి వరకు 90మంది రైతుల నుంచి కేవలం 9,987 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. అలాగే పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 586మంది రైతుల నుంచి 1, 05, 802 సంచుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా అందులో కేవలం 1,00,394 సంచుల ధాన్యం మాత్రమే రైస్ మిల్లుకు తరలించారు. ఇంకా కేంద్రాల్లో 16వేల 748 సంచులు మిగిలి ఉన్నాయి.

ఇబ్బందులు పెడుతున్న మిల్లర్లు..

మండలంలోని ధాన్యం కేంద్రాల్లో తేమను పరిశీలించి కాంట వేసి రైస్‌మిల్లులకు తరలించినప్పటికీ మిల్లర్లు ధాన్యం తేమ శాతం లేదంటూ క్వింటాల్‌కు 5కిలోల చొప్పున కట్ చేస్తామని చెబుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో ఇబ్బందులు పెడుతూ కాంట వేసిన తమ ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు ఇబ్బందులు కలగనివ్వం



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాం. ధాన్యాన్ని కాంటా వేసి మిల్లులకు తరలించడంలో జాప్యం చేయకుండా చర్యలు తీసుకుంటున్నాం. మిల్లర్లు ధాన్యంను అన్‌లోడ్ చేసుకోకుండా తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మిల్లర్ల నుంచి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నాం.

– మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బీబీనగర్

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట : మండలంలోని వంగపల్లిలో ఈనెల 16న నిర్వహించనున్న రెండో విడత బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వంగపల్లి క్లస్టర్‌లోని గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, యూత్, విద్యార్థి, మహిళా విభాగం గ్రామశాఖ, మండల శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, భాస్కర్ గౌడ్, జిల్లా రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, బీసీ సెల్ మండలాధ్యక్షుడు కవిడే మహేందర్, యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అజ్జు, సెక్రటరీ జనరల్ బీమగాని నర్సింహగౌడ్, నాయకులు జహంగీర్‌గౌడ్, శ్రీశైలం,అశోక్‌రెడ్డి, రంగారెడ్డి, అనిల్, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

సీబీఎస్‌ఈలో జీనియస్ విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేసిన కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి

భువనగిరి : సీబీఎస్‌ఈ ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జిల్లాలో టాపర్లుగా నిలిచారు. వందశాతం ఉత్తీర్ణత సాధించి మరో సారి విజయ పతాకం ఎగరవేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన బి.నికిల్‌రెడ్డి 478/500, ఎస్.శ్రీవైష్ణవి 474, ఎల్.శరణ్య 473తో పాటు సీహెచ్ కార్తికేయ(472), కె.లోకేష్‌రెడ్డి(469), జి.సాయిసంకీర్తన(466)లను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణరెడ్డి మెమొంటోలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ఎకైక పాఠశాల జీనియస్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి.శ్రీనివాస్, డైరెక్టర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి



రాజాపేట : విద్యార్థులను అభినందిస్తున్న పడాల శ్రీనివాస్

రాజాపేట : విద్యార్థులు పట్టుదలతో తమ లక్ష్యసాధనకు కృషిచేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, శ్రీసరస్వతీ జూనియర్, డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులను జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, అధ్యాపకులు నాగేష్, రాజు, రవి, కృష్ణ, అనీల్, కర్ణాకర్, శవణ్, రాజు, లావణ్య, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

రామన్నపేట : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని శ్రీహిందూ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్‌రావ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీహిందూ డిగ్రీకళాశాలలో జరిగిన ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చదివి తమ బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి, వి.దేవేందర్‌రావ్, లింగస్వామి, రవి, శ్రీనివాస్, నర్సింహ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతుల అందజేత



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో ఐఎస్‌టీయూసీ ఆధ్వర్యంలో గడ్డం లక్ష్మయ్యపంతులు స్మారకంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు శనివారం ఐఎస్‌టీయూసీ బ్లాక్ అధ్యక్షుడు కుక్క దానయ్య బహుమతులు అందజేశారు. కాగా టోర్నమెంట్‌లో 30జట్లు పాల్గొనగా శనివారం జరిగిన ఫైనల్‌లో విజేతగా నిలిచిన బీజేఆర్ ఫౌండేషన్ యాదాద్రి జట్టుకు మొదటి బహుమతి రూ.21,000లు, ద్వితీయ స్థానంలో నిలిచిన మేడ్చల్ జిల్లా పోచారం అనురాగ్ కాలేజీ జట్టుకు రూ.10,016లు, తృతీయ బహుమతి ముక్తాపూర్ జట్టుకు రూ. 5,016ల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో కుక్క బాలస్వామి, కుక్క కుమార్, బాలరాజు, బాలనర్సింహ, మహేశ్, వినోద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలు స్ఫూర్తిదాయకం



వైద్య పరికరాలు అందజేస్తున్న దాతలు పూర్ణచంద్రారెడ్డి, శోభారెడ్డి

రామన్నపేట : మండలంలోని పల్లివాడ ప్రభుత్వ పాఠశాల, మునిపంపుల పీహెచ్‌సీ అభివృద్ధికి దాతలు కంకణాల పూర్ణచంద్రారెడ్డి–శోభారెడ్డి దంపతులు అందిస్తున్న సేవలు స్ఫూర్తి దాయకమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావ్ అన్నారు. శనివారం మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కంకణాల వెంకట్‌రెడ్డి–సౌందర్యమ్మల జ్ఞాపకార్థం పూర్ణచంద్రారెడ్డి–శోభారెడ్డి దంపతులు రిఫ్రిజిరేటర్, మైక్రోస్కోప్, ఎల్ఈడీ ల్యాంప్, పెటల్‌డ్రాపర్‌లను బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యాదాసు కవిత, కడమంచి సంధ్య, గాదె పారిజాత, మాజీసర్పంచ్ వెంకటరాజిరెడ్డి, వైద్యాధికారి అశ్వినికుమార్, లయన్స్‌క్లబ్ పెద్దలు యానాల మోహన్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రావ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల ఆందోళన

భువనగిరిటౌన్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఒంటికాలిపై నిలబడి మానవహారం నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో జేపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరె రాజు, ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్, వెంకటేష్, శ్రీనివాస్, శివ, స్వరూప, అలివేలు, మమత, స్వామి, పాల్గొన్నారు.

కుటుంబాన్ని ఆదుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్ : వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోనీ ఆత్మహత్యకు పాల్పడడం చాలా బాధాకరమని, వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రగతీశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి బేజాడి కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి, రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు

రామన్నపేట : మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్‌విండో) లో జీలుగ, జనుము విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్లు పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30కేజీల జీలుగ విత్తనాల సంచి రూ.842.70లకు, 40కేజీల జనుము సంచి రూ.1224.80లకు లభ్యమవుతాయన్నారు.

భూసారాన్ని పెంపొందించుకోవాలి

చౌటుప్పల్ : రైతులు తమ పొలాల్లో భూసారాన్ని పెంపొందించుకోవాలని మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసారాన్ని పెంపొందించుకునేందుకు జీలుగ విత్తనాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. పీఏసీఎస్‌లో 60క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సబ్సిడీ కింద 30కిలోల బ్యాగు రైతులకు రూ.843 అందిస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పర్యటించనున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బి.కళ్యాణ్‌చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కల్యాణలక్ష్మి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం, గ్రంథాలయం అదనపు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

ఎస్‌ఐకి సన్మానం



భువనగిరి : ఎస్‌ఐని సన్మానిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణ రూరల్ ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన దిలీప్‌కుమార్‌ను శనివారం బీఆర్ఎస్ యూత్ నాయకులు పోల ప్రవీణ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో నాయకులు సామల వెంకటేష్, సిల్వర్ వెంకటేష్, కొత్తపల్లి కిషన్ ఉన్నారు.

ఎస్‌ఐ నాగరాజుకు సన్మానం

ఆత్మకూరు(ఎం) : మండల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజును బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, రాజు, సత్తయ్య, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం



చౌటుప్పల్ : హోమం నిర్వహిస్తున్న ప్రతినిధులు



మోత్కూరు : హోమ పూజలు చేస్తున్న భక్తులు

చౌటుప్పల్ : పట్టణంలోని శ్రీపాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం, హోమం నిర్వహించారు. నేడు(ఆదివారం) జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, ఆలయ అధ్యక్షుడు సందగళ్ల నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్, ప్రతినిధులు మంచికంటి భాస్కర్, సోమవరపు సత్తయ్య, రాజేందర్, లింగస్వామి, గణేష్, రాజాచంద్ర, తదితరులు ఉన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

మోత్కూరు : మండలంలోని అనాజిపురం గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా రెండో రోజైన శనివారం భక్తులు గణపతి హోమము, ధాన్యాదివాసం, పుష్యాదివాసం పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు సంతోష్‌శర్మ, మణిశర్మ, ప్రదీప్‌శర్మలు శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మమ్మయాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, శ్రీశైలం, గ్రామస్తులు ఉన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలలు ధరించిన హనుమాన్ స్వాములు ప్రత్యేక భజనలు, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శంకరాచారి, హనుమాన్ స్వాములు బండారు సుభాష్, సోమనారాయణ, సాయికుమార్‌రెడ్డి, సతీష్, స్వామి, ఉప్పలయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బొమ్మలరామారం : భువనగిరి పట్టణంలో ఈనెల 22న నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండలంలోని రంగాపూర్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మేళన నిర్వహణ కమిటీ చైర్మన్ రామిడి రాంరెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి కార్పొరేషన్ సాధనే ధ్యేయంగా రెడ్డి సోదరులు ఐక్యం కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వాకిటి నర్సింహారెడ్డి, పక్కీరు కొండల్‌రెడ్డి, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గురువారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర స్వామికి పూజలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామిని శనివారం శ్రీకాకులం జిల్లాకు చెందిన కుర్మా గ్రామం వాసి హరేకృష్ణ భక్తుడు గోప గోపేశ్వర దాసప్రభు (ఈశ్వరశెట్టి) స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు చెన్న బాలసిద్దులు, రాపోలు నాగరాజు, భాస్కర్, సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకున్న శ్రీకాకులం వాసి

కర్ణాటకలో విజయంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



బీబీనగర్ : సంబరాల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు



యాదగిరిగుట : సంబరాల్లో బ్యాండ్ వాయిస్తున్న బీర్ల అయిలయ్య, ఎంపీపీ శ్రీశైలం, నాయకులు

భువనగిరిటౌన్ : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై పట్టణంలో డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు రవికుమార్, స్వామి, నాయకులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, శివానంద్, మజహర్, సలావుద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ప్రమోద్‌కుమార్, జహంగీర్ ఉన్నారు.

కేంద్రంలో మత రాజకీయాలు చేస్తున్న బీజేపీ

యాదగిరిగుట్ట : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తుందని, అందుకే బీజేపీకి కర్ణాటక ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు సందర్భంగా శనివారం పట్టణంలో బాణసంచాలు కాల్చుతూ, ర్యాలీ నిర్వహించి, స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, కౌన్సిలర్ మల్లేశం, జీవన్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

చౌటుప్పల్ : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ శ్రేణులు శనివారం పట్టణ కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నర్సింహ, నాయకులు శ్రీనివాస్, రాజిరెడ్డి, విక్రమ్ ఉన్నారు.

మోత్కూరు : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అవిశెట్టి అవిలుమల్లు, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, రామచంద్రుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ శ్రేణులు శనివారం మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేశం, అనిత, మల్లేశం, సతీష్, సహదేవ్, లింగస్వామి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో ఆపార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రములో పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, యాదయ్య, నర్సింహ, చంద్రారెడ్డి తదితరులున్నారు.

గుండాల : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, ఎంపీటీసీ నరేష్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షంగౌడ్, సర్పంచ్ రాంరెడ్డి, నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో ఆపార్టీ నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి , సామ రాంరెడ్డి, మల్లేశం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, నాయకులు రమేష్, జోజి, సత్యనారాయణ పాల్గొన్నారు.

తుర్కపల్లి : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ధానవత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ మోహన్ బాబునాయక్, శ్రీనివాస్‌యాదవ్, వనజహన్మంత్‌రెడ్డి, చాడ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల మండల వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు శనివారం సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, మర్రి భగవంత రెడ్డి, రాంపల్లి మహేష్‌గౌడ్, రామిడి జంగారెడ్డి, గట్టయ్య, రాజేష్ పైలెట్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో శనివారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య, నాయకులు తండ శ్రీశైలం, కట్టెకోల హన్మంతుగౌడ్, మల్లేశంగౌడ్, యాదగిరి, లక్ష్మారెడ్డి, మల్లేశం, మురళి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు రామాంజనేయులుగౌడ్, నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, అచ్చయ్యగౌడ్, బస్వయ్య, పెంటయ్య, వాసుదేవ్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, శ్రీనివాస్, శివ ఉన్నారు.

మోటకొండూర్ : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కొంతం మోహన్‌రెడ్డి, తండ పాండురంగయ్యగౌడ్, మహేందర్, అశోక్, రత్నంరాజు, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల శనివారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతాజీ, చౌటుప్పల్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్, మున్సిపల్‌కోర్ కమిటీ కన్వీనర్ భారత లవకుమార్, మెరుగు శశికళ, రమేష్, వెంకటేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.